సాక్షి జయశంకర్ భూపాలపల్లి

గురువారం । 24 । అక్టోబర్ । 2024



బాలికలు క్రీడల్లోనూ రాణించాలి
బాలికలు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.
- 8లో



టీఎస్ ఐసెట్ నిధుల దుర్వినియోగం? - 8లో
కేయూ నిర్వహించిన టీఎస్ ఐసెట్ 2024-25లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

గరిష్టం/కనిష్టం
32^0 / 21^0

వాతావరణం
జిల్లాలో ఉదయం మంచు కురుస్తుంది. వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. సాయంత్రం చల్లగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి



కాటారం: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత విలువలు పెంచుకోవాలని జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్(డీసీఈబీ) సెక్రటరీ ఒంటేరు చంద్రశేఖర్ అన్నారు. కాటారం మండలం దేవరాంపల్లి, ధన్వాడ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలతోపాటు ఆదర్శ పాఠశాలలో కొనసాగుతున్న ఎస్‌ఏ-1 పరీక్షల తీరును బుధవారం చంద్రశేఖర్ పరిశీలించారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న విధానంపై ఆరా తీశారు. విద్యార్థులు పరీక్షలు అంటే ఒక ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా చూసుకోవాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. నవంబర్ 2న జవాబు పత్రాలను మూల్యాంకనం చేయాలని, 5వ తేదీన విద్యార్థుల మార్కులను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి 16న పేరెంట్స్, టీచర్ సమావేశం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో ప్రతి విద్యార్థి ప్రగతిని వారి తల్లిదండ్రులతో చర్చించి ప్రొగ్రెసివ్ కార్డ్స్ అందజేయాలని తెలిపారు. డీసీఈబీ సెక్రటరీ వెంట అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య, ఎంఈఓ శ్రీదేవి, ఆదర్శ హై స్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ గద్దల సుదర్శన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పోలీస్ అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు

భూపాలపల్లి అర్బన్: విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసుల జ్ఞాపకార్థం పోలీస్ అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నట్లు ఎస్పీ కిరణ్‌ఖరే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూలో ఆన్‌లైన్ పద్ధతిలో వ్యాస రచన పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కానిస్టేబుల్, ఏఎస్సైలకు 'సమాజంలో పోలీస్ ప్రతిష్టను మెరుగుపరచడంలో నాపాత్ర', ఎస్సై, ఆపై స్థాయి అధికారులకు 'ధృడమైన శరీరంలో ధృడమైన మనస్సు' అనే అంశాలపై వ్యాస రచన పోటీలు ఉంటాయని తెలిపారు. http/ forms.gle లింక్‌లో వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని సూచించారు. వ్యాసాన్ని పేపర్‌పై రాసి పీడీఎఫ్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు.

నలుగురిపై కేసు నమోదు

కాటారం: కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో విధుల్లో ఉన్న వైద్యురాలు మౌనికతోపాటు సిబ్బందితో అసభ్యకరంగా మాట్లాడి విధులకు ఆటంకం కల్పించిన కేసులో కాటారానికి చెందిన రామిళ్ల కిరణ్, ఉప్పు సంతోశ్, దుర్గారావు, రాజవర్ధన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మ్యాక అభినవ్ బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 20న రాత్రి 9.30 గంటలకు కిరణ్, సంతోశ్, దుర్గారావు, రాజవర్ధన్ కాటారం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లారు. విధుల్లో ఉన్న సిబ్బందిని దగ్గు మందు కావాలని అడగగా వారు ఇచ్చినప్పటికీ అక్కడి నుంచి వెళ్లకుండా మద్యం మత్తులో సిబ్బందితోపాటు డ్యూటీలో ఉన్న డాక్టర్ మౌనిక, స్టాఫ్‌నర్స్‌తో అసభ్యకరంగా మాట్లాడటంతోపాటు విధులకు ఆటంకం కల్పించారు. దీంతో ఈ నెల 21 వైద్యురాలు మౌనిక స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నలుగురిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రామప్ప బ్యూటిఫుల్ టెంపుల్



వెంకటాపురం(ఎం): రామప్ప బ్యూటిఫుల్ టెంపుల్ అంటూ అమెరికాకు చెందిన షెర్లీ కొనియాడారు. మండల పరిధిలోని చారిత్రాత్మక రామప్ప దేవాలయాన్ని ఆమె బుధవారం సందర్శించి రామలింగేశ్వరున్ని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించగా టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేశ్ రామప్ప ఆలయ శిల్పకళ సంపద గురించి వివరించారు. రామప్ప శిల్పకళ అందాలను తన కెమెరాలో బంధించుకుని ఆమె మంత్రముగ్ధులయ్యారు. అనంతరం రామప్ప సరస్సును సందర్శించి సరస్సు అందాలను తిలకించారు.

ఇక్కట్లు తప్పట్లే..

ఆర్టీసీ బస్టాండ్ లేక ప్రయాణికుల పాట్లు
- ఎండకు వానకు రోడ్డుపైనే నిరీక్షణ
- వివాదాల్లో గతంలో నిర్మించిన బస్టాండ్లు
- పదిహేనేళ్లుగా ప్రయాణికులకు తప్పని తిప్పలు

కాటారం: ఐదు మండలాల సబ్ డివిజన్‌గా పేరొందిన ప్రాంతం కాటారం.. పలు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సబ్ డివిజన్ కార్యాలయాలకు నిలయం కూడా.. నూతనంగా సబ్ కలెక్టర్ ఆఫీస్ సైతం మంజూరైంది.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు వెళ్లే ప్రధాన కూడలి.. కానీ ఇక్కడ మాత్రం ప్రయాణికులకు నిలువ నీడ కరువైంది. ఎండ, వానల్లో ప్రయాణికులకు బస్సుల కోసం రోడ్లపైన గంటల తరబడి పడిగాపులు తప్పడంలేదు. కొన్ని సంవత్సరాల క్రితం మండల కేంద్రానికి సమీపంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్లు వివాదంలో ఉండడంతో వినియోగంలోకి రాలేదు. దీంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నిలువ నీడ లేదు..
ఐదు మండలాలకు కేంద్రంగా ఉన్న కాటారంలో పూర్తి సౌకర్యాలతో కూడిన ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు గత కొన్నేళ్లుగా కలగా మిగిలిపోయింది. కాటారం మండలంలోని పలు గ్రామాల ప్రజలతోపాటు మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల, మల్హర్ మండలాలకు చెందిన ప్రజలు ఎక్కడికి వెళ్లాలనుకున్నా.. కాటారం మండల కేంద్రానికి రావడానికి ప్రాధాన్యత ఇస్తారు. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు బస్సుల్లో వెళ్తారు. కాటారం ప్రధాన కూడలిలో ప్రయాణికులు బస్సుల కోసం మంథని, భూపాలపల్లి, కాళేశ్వరం వైపుగా దుకాణాలు, వ్యాపార సముదాయాల ఎదుట వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంటుంది. కొన్ని సమయాల్లో బస్సుల కోసం గంటల తరబడి దుకాణాల ఎదుట రోడ్డుపైనే పడిగాపులు ఉండాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో దుకాణాల యజమానుల నుంచి ప్రయాణికులకు ఈసడింపులు ఎదురవడం గమనార్హం.

పదిహేనేళ్లుగా నిరీక్షణ..
కాటారంలో సరైన బస్టాండ్ నిర్మాణం కోసం ప్రజలు పదిహేనేళ్లుగా నిరీక్షిస్తున్నారు. బస్టాండ్ నిర్మాణం కోసం ఈ ప్రాంతంలోని పలు పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ముకుమ్మడిగా ఆందోళనలు చేపట్టినా ఫలితం లేకుండాపోయింది. మేడారం జాతర సమయంలో తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటుతో ఆర్టీసి అధికారులు కాలం వెల్లదీస్తున్నారే తప్ప శాశ్వత బస్టాండ్ నిర్మాణంపై దృష్టి సారించిన దాఖలాలు లేవనే విమర్శలున్నాయి.



నిరుపయోగంగా మారిన మంథని వైపు గల కాటారం బస్టాండ్

వివాదంలో ఆర్టీసీ బస్టాండ్లు..
రానున్న రోజుల్లో కాటారం ముఖ్య కేంద్రంగా నిలుస్తుందని భావించి పద్దెనిమిదేళ్ల క్రితమే నాటి నాయకులు, అధికారులు కాటారం మండల కేంద్రానికి సమీపంలోని మంథని వైపు, మహదేవపూర్ వైపుగా రూ.5 లక్షల వ్యయంతో బస్టాండ్లు నిర్మించారు. రెండు బస్టాండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ అవి ఏళ్ల తరబడి ప్రారంభానికి నోచుకోక నిరూపయోగంగా మారిపోయాయి. మంథని వైపుగా గల బస్టాండ్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని కూలిపోగా నాలుగేళ్ల క్రితం అధికారులు తొలిగించారు. బస్టాండ్‌కు సంబంధించిన భూమి ఆక్రమణకు గురవుతుండగా స్థానిక నాయకులు, ప్రజలు అధికారులపై ఒత్తడి తేవడంతో సదరు బస్టాండ్ స్థానంలో మరో తాత్కాలిక బస్టాండ్ నిర్మాణం చేపట్టారు. దీంతో పలువురు బస్టాండ్ భూమి తమకు చెందినది అని కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో కొంత కాలంపాటు బస్టాండ్ నిరూపయోగంగానే మారిపోయి పిచ్చి మొక్కలతో నిండిపోయింది. ఆర్టీసీ అధికారులు కోర్టును ఆశ్రయించగా తాత్కాలికంగా బస్సులు నిలుపడానికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కానీ బస్టాండ్ మాత్రం ఇంకా వివాదంలోనే ఉంది. అది అలా ఉండగా మహదేవపూర్ వైపుగా నిర్మించిన బస్టాండ్ స్థలం వివాదాల్లోనే కొనసాగుతుంది. గతంలో మండలంలోని బొప్పారానికి చెందిన వారు ఆర్టీసీ బస్టాండ్ కోసం స్థలం ఇచ్చారు. బస్టాండ్ నిర్మించి ఏళ్లు గడిచినప్పటికీ వినియోగంలోకి రాకపోవడంతో సదరు దాత కుటుంబీకులు కాలక్రమేణా బస్టాండ్‌ను తొలిగించారు. భూమి తమకే చెందుతుందని హద్దులతో కూడిన కంచె ఏర్పాటు చేశారు. దీంతో ఆర్టీసీ అధికారులు కోర్టును ఆశ్రయించగా తిరిగి భూ యజమానులు సైతం కోర్టును ఆశ్రయించడంతో వివాదం కొనసాగుతోంది. కొంత స్థలంలో తాత్కాలికంగా బస్సులు నిలుపుకోవచ్చని కోర్టు ఆదేశాలు ఇచ్చిందని ఆర్టీసి అధికారులు స్థలం వద్దకు రాగా తమ వద్ద కూడా కోర్టు ఆర్డర్ ఉందని భూ యజమానులు అడ్డుచెప్పారు. దీంతో పలుమార్లు ఇరువర్గాల మధ్య తీవ్ర గొడవ నెలకొంది. కొన్ని రోజులపాటు ఆర్టీసీకి సంబంధించిన ఓ బస్సును ఆ స్థలంలో నిలిపి కాపలా కోసం సిబ్బందిని ఉంచిన ఆర్టీసీ అధికారులు ఇటీవల కాలంలో అక్కడి నుంచి అవి కూడా తొలిగించారు.



కాటారం ప్రధాన కూడలిలో బస్సుల కోసం ప్రయాణికుల పాట్లు (ఫైల్)

మంత్రి శ్రీధర్‌బాబుపైనే ఆశలు..
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు స్వంత మండలం కావడంతో కాటారంలో ఆధునిక హంగులతో కూడిన బస్టాండ్ నిర్మించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. కాటారంలో విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలతో పాటు సబ్ డివిజన్ కార్యాలయాలు, సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పాటుకు మంత్రి కృషి చేశారని బస్టాండ్ ఏర్పాటు సైతం చేసి తీరుతారని ప్రజలు మంత్రిపై ఆశలు పెట్టుకున్నారు. ప్రధాన కూడలికి అత్యంత సమీపంలో బస్టాండ్ ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలిగించాలని కోరుతున్నారు.

బస్టాండ్‌ల వివాదం కోర్టులో ఉంది..
కాటారంలో గతంలో నిర్మించిన బస్టాండ్‌ల స్థలాలకు సంబంధించిన వివాదం కోర్టు పరిధిలో ఉంది. ఆర్టీసీ తరఫున మా వద్ద ఉన్న ఆధారాలు కోర్టుకు నివేదించాం. రెండు బస్టాండ్ స్థలాల్లో తాత్కాలికంగా బస్సులు నిలుపుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వర్షాకాలం బురద కారణంగా నిలుపలేకపోయాం. ఇటీవల బస్టాండ్ స్థలాల్లో బస్సులు ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవాలని డ్రైవర్లు, కండక్టర్లకు ఆదేశాలు ఇచ్చాం. కోర్టు వివాదం ముగిసిన వెంటనే బస్టాండ్లను పునరుద్ధరించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

- లక్ష్మీనారాయణ, డిపో మేనేజర్, భూపాలపల్లి

ఉపాధి కోర్సులను వినియోగించుకోవాలి

భూపాలపల్లి అర్బన్: ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో నూతనంగా ప్రవేశపెడుతున్న అడ్వాన్స్‌డ్ కోర్సులను వినియోగించుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. నేడు (గురువారం) కలెక్టరేట్‌లో అడ్మిషన్లు భర్తీపై నిర్వహించనున్న అవగాహన సదస్సు ఏర్పాట్లుపై ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా అవకాశాలున్న కోర్సులను ప్రభుత్వం అధ్యయనం చేసి ఈ సంవత్సరం నూతనంగా 6 కోర్సులను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. 10వ తరగతి ఆపై విద్యార్హతలున్నవారు అర్హులని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను భూపాలపల్లిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం అడ్మిషన్లు జరుగుతున్నాయని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హత కలిగిన యువతీ, యువకులకు ఈ కోర్సులు అభ్యసించడంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఈ కోర్సులకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఐటీఐ ప్రిన్సిపాల్ జావ్లా నాయక్, ఇన్‌చార్జ్ డీఆర్డీఓ అవినాశ్, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మేనేజర్ రాములు, సహకార అధికారి వాలియానాయక్ పాల్గొన్నారు.

నియామకం



గడ్డం స్వరూప

భూపాలపల్లి అర్బన్/కాటారం: తెలంగాణ ఉద్యమ ఫోరం కళాకారుల విభాగం జిల్లా కన్వీనర్‌గా కాటారం మండలం శంకరాంపల్లికి చెందిన గడ్డం స్వరూపను నియమించినట్లు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్‌రావు ఆదేశాల మేరకు కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఝెల్ల పోశెట్టి బుధవారం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కాలికి గజ్జె కట్టి ఆట పాటలతో పోరాటంలో పాల్గొని ప్రజలను ఏకం చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కళాకారుల కష్టాన్ని గుర్తించి పదవి అప్పగించినట్లు తెలిపారు.

ప్రజాపాలనలో ప్రభుత్వ విద్యకు పెద్దపీట

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గణపురం మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌ను బుధవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోడల్‌స్కూల్‌తో పాటు, హాస్టల్ భవనాన్ని పరిశీలించిన ఆయన విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. గణపురం మోడల్ స్కూల్‌కు ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.14 లక్షలు, అమ్మ ఆదర్శ పాఠశాల నిధుల నుంచి మరో రూ.10 లక్షలు పాఠశాల అభివృద్ధికి మంజూరు చేసినట్లు తెలిపారు. నిధులు మంజూరైనప్పటికీ సదరు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకపోవడంతో కాంట్రాక్టర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పనులు ప్రారంభించాలని తెలిపారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర

ఉద్రిక్తతల మధ్య ఏటీసీ పనులు ప్రారంభం

- అడ్డుకున్న తిమ్మనకుంట శిఖం సమీప రైతులు
- పోలీస్ పహారాలో ట్రెంచ్ ఏర్పాటు

కాటారం: మండల కేంద్రంలోని తిమ్మనకుంట శిఖం భూమిలో నిర్మించనున్న ఐటీఐ అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ స్థల కేటాయింపునకు సంబంధించి బుధవారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఏటీసీ నిర్మాణం కోసం ఇటీవల కలెక్టర్, కాటారం సబ్ కలెక్టర్ తిమ్మనకుంట శిఖం భూమిలో ఎకరం స్థలం కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో గత కొన్ని రోజుల క్రితం కాంట్రాక్టర్ పనులు నిర్వహించడానికి రాగా తిమ్మనకుంట సమీపంలోని పలువురు రైతులు తమ వ్యవసాయ భూములు, ఇంటి స్థలాలు శిఖంలో కలిసిపోయి ఉన్నాయని తమకు హద్దులు ఏర్పాటు చేసిన తర్వాతే పనులు మొదలుపెట్టుకోవాలని అడ్డుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఐటీఐ ప్రిన్సిపాల్ భిక్షపతి రెవెన్యూ అధికారులు, పోలీసుల సమక్షంలో పనులను ప్రారంభించారు. కాటారం ఎస్సై అభినవ్, కొయ్యూర్ ఎస్సై నరేశ్, సిబ్బంది పహారాలో భూమి చుట్టూ ట్రెంచ్ పనులు మొదలు పెట్టగా చుట్టు పక్కల రైతులు, మహిళలు అడ్డుకున్నారు. పనులు నిలిపివేయాలని జేసీబీ ఎదుట కూర్చొని నిరసన తెలిపారు. దీంతో పోలీసులు వారిని సముదాయించడానికి ప్రయత్నించినప్పటికీ ససేమేరా అనడంతో వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చట్టపరంగా పరిష్కరించుకోవాలని పనులు అడ్డుకోవద్దని పోలీసులు సూచించడంతో పనులు ముందుకుసాగాయి. కాగా మరో చోట తమ పట్టా భూమిని ఆక్రమించుకొని శిఖం హద్దులు ఏర్పాటు చేశారని పనులు చేయొద్దని రమేశ్ అనే పట్టాదారుడితోపాటు కుటుంబ సభ్యులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. రెవెన్యూ అధికారులు తప్పుడు సర్వేలతో హద్దులు పెట్టారని మా భూమిలో పని చేయొద్దని జేసీబీ ఎదుట భీష్మించారు. ఉన్నతాధికారులతో మాట్లాడుకోవాలని ఎస్సైలు అభినవ్, నరేశ్ నచ్చజెప్పి ట్రెంచ్ పనులు పూర్తి చేయించారు. అధికారులు తమ భూమిని ఆక్రమించుకొని తమను పోలీస్ స్టేషన్‌లో ఉంచి ఏటీసీ నిర్మాణం పనులు చేపడుతున్నారని పలువురు రైతులు ఆరోపించారు. తమ భూములకు హద్దులు చూయించే వరకు పనులు సాగనివ్వబోమని స్పష్టం చేశారు. పనులను అడ్డుకున్న వారిలో సమ్మయ్య, రాజయ్య, రవి, లక్ష్మణ్, మధునయ్య, చిరంజీవి తదితరులు ఉన్నారు.



పనులు అడ్డుకుంటున్న సమీప రైతులు, మహిళలు

కొనుగోళ్లపై అవగాహన ఉండాలి

- కలెక్టర్ రాహుల్‌శర్మ
- ధాన్యం కొనుగోళ్లపై సన్నాహక సమావేశం

భూపాలపల్లి అర్బన్: ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వర్షా కాల ధాన్యం కొనుగోళ్లపై కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో మార్కెటింగ్, సహకార, డీఆర్డీఓ, వ్యవసాయ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం కేంద్రాల్లో నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు ట్యాగింగ్ చేసిన మిల్లులకు రవాణా చేయాలని తెలిపారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడవకుండా ఎత్తయిన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం సన్న, దొడ్డు రకాలు గుర్తించడం, కొనుగోళ్లలో పాటించాల్సిన జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు అవగాహన కల్పించారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ డీఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనుక శేఖర్, డీఆర్డీఓ అవినాశ్, సహకార అధికారి వాలియానాయక్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, తూనికల కొలతలు శాఖ అధికారి శ్రీలతలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ, పక్కన సబ్‌కలెక్టర్, అధికారులు


అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ
భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ నగర్ -2 అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ, పిల్లల హాజరు, పిల్లలు, బాలింతలు, గర్భిణులకు అందజేస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో పాటిస్తున్న ఆహార నాణ్యత, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ చర్యలను అభినందించారు. ప్రతి అంగన్‌వాడీ సిబ్బంది చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రానికి వస్తున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ చర్యలు పాటించాలని సిబ్బందికి సూచించారు.

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..
జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్‌శర్మ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కాకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆకస్మిక తనిఖీలో సమయ పాలన పాటించడంలేదని గుర్తించిన డాక్టర్ నిహారిక, స్టాఫ్ నర్స్ సంధ్యారాణి, ఫార్మసిస్ట్ చైతన్య, సహాయక సిబ్బందికి, ఓపీ ఏఎస్‌ఎంలకు తక్షణమే షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరిగితే విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తామని ఆయన హెచ్చరించారు.



అంగన్‌వాడీ కేంద్రం తనిఖీలో కలెక్టర్

కొమురం భీమ్ సేవలు చిరస్మరణీయం




నివాళులర్పిస్తున్న అధికారులు తదితరులు

కాళేశ్వరం: కొమురం భీమ్ సేవలు చిరస్మరణీయమని ఐటీడీఏ(ఏటూరునాగారం) ఏపీఓ భీమ్‌రావు అన్నారు. ఆదివాసీల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఆదివాసీ ఆరాధ్యదైవం కొమురం భీమ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురంభీమ్ విగ్రహానికి పలువురు పూల మాలల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ నాయకులు పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఏపీఓకు అందజేశారు. మహదేవపూర్ కేంద్రంలో మాడాను పునరుద్ధరించాలని, మహాదేవపూర్‌లో ఐటీడీఏ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, నాన్ షెడ్యూల్డ్ గ్రామాలను ఐదో షెడ్యూల్ ప్రాంతాలుగా గుర్తించాలని కోరారు. మహదేవపూర్ కేంద్రంలో ఆదివాసీల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక ఇంటర్, డిగ్రీ కళాశాలను వసతి గృహాల ఏర్పాటు చేయాలని కోరారు. ఏటీడీఓ క్షేత్రయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, డీటీ కృష్ణ, గురుసింగా బాపు, మడే కుమార్, చిన్న సమ్మయ్య దొర పాల్గొన్నారు.

సమగ్ర సమాచారం సేకరించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

భూపాలపల్లి అర్బన్: ఎలాంటి వివాదాలకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజల సమగ్ర సమాచారం సేకరించాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని వర్గాల సమగ్ర కుటుంబ సమాచార సేకరణపై ఉమ్మడి జిల్లాల పరిధిలో నిర్వహించనున్న ప్రజాభియ సేకరణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో అన్ని వర్గాల కుటుంబ సమగ్ర సమాచార ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడానికి నవంబర్ 2వ తేదీన హనుమకొండ కలెక్టరేట్‌లో ప్రజల నుంచి గణనపై విజ్ఞాపనలు స్వీకరించనున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సమగ్ర సర్వే ప్రక్రియపై జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం, మొదటి అంతస్తు, రూము నంబర్ ఎఫ్ 5లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ అధికారిని ఆదేశించారు. అన్ని కులాల ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలపై నవంబర్ 2వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమిషన చైర్మన్ నిరంజన్ నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనే విధంగా ప్రజా ప్రతినిధులకు, మేధావులు, వివిధ కుల సంఘాల నాయకులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

కళోత్సవంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

వాజేడు: కళోత్సవం జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారికి ప్రశంస పత్రాలు అందజేసి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మోహన్, తేజ, రిషి, మహేష్, లోకేష్, అలెగ్జాండర్, పురుషోత్తముడు ఇంగ్లిష్ డ్రామాలో జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

సార్వత్రిక విద్యలో ఇష్టమైన సబ్జెక్టుల ఎంపిక

భూపాలపల్లి అర్బన్: సార్వత్రిక విద్యలో ఇష్టమైన సబ్జెక్టుల ఎంపికతో విద్యనభ్యసించే అవకాశం ఉంటుందని ఓపెన్ స్కూల్స్ వరంగల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావు అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యతపై అవగాహనలో భాగంగా బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరు అశోక్, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ శామంతుల వీరన్నతో కలిసి శంకర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు, వివిధ వృత్తి పనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు, సెలవు రోజుల్లో తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు పొందే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించాలని సూచించారు. ఈ నెల 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

క్లుప్తంగా

35 నిమిషాలు ఆగిన శాతవాహన



● విద్యుత్ సరఫరాలో సాంకేతిక లోపం

మహబూబాబాద్ రూరల్: విజయవాడ నుంచి సికింద్రాబాద్ వెళ్లే శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలు బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు రెండు గుట్టల సమీపాన ఆగింది. దీంతో ప్రయాణికులు ఏం జరిగిందోనని రైలుదిగి వెళ్లి లోకో పైలట్, సిబ్బందిని అడిగారు. ఈ విషయంపై రైల్వే అధికారులను వివరణ కోరగా రైలు మహబూబాబాద్ రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరి రైలు రెండు గుట్టల సమీపానికి చేరుకున్నాక అకస్మాత్తుగా ఓహెచ్ఈ విద్యుత్ సరఫరాలో సాంకేతిక లోపం తలెత్తి 9.03 గంటలకు రైలు నిలిచిపోయిందన్నారు. లోకో పైలట్, సిబ్బంది సకాలంలో స్పందించి మరమ్మతులు చేశాక 9.38 గంటలకు రైలు వెళ్లిపోయిందని మహబూబాబాద్ రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ కనకరాజు తెలిపారు.

నేడు కోణార్క్, హౌరా రైళ్లు రద్దు

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్ మీదుగా ప్రయాణించే కోణార్క్, హౌరా ఎక్స్‌ప్రెస్‌లు వర్షాల కారణంగా గురువారం రద్దు అయినట్లు రైల్వే అధికారులు బుధవారం తెలిపారు. భువనేశ్వర్–ముంబాయి కోణార్క్ ఎక్స్‌ప్రెస్, హౌరా–హైదరాబాద్ (185046) హౌరా ఎక్స్‌ప్రెస్ రద్దు అయినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

వనదేవతల ఆదాయం రూ.26,81,640

మేడారం హుండీ కానుకలు లెక్కింపు

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క– సారలమ్మల హుండీల కానుకలను బుధవారం దేవాదాయశాఖ అధికారులు లెక్కించారు. మేడారంలోని డార్మెటరీ భవనంలో పూజారుల సమక్షంలో హుండీల కానుకలను లెక్కించారు. సమ్మక్క హుండీ ఆదాయం రూ. 13,85,398, సారలమ్మ ఆదాయం రూ. 12, 09,392, పగిడిద్దరాజు ఆదాయం రూ. 47, 331, గోవిందరాజుల ఆదాయం రూ. 39, 519.. మొత్తం రూ.26,81,640 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈఓ రాజేంద్రం తెలిపారు. గతంలో హుండీల కానుకల ఆదాయం పోల్చుకుంటే ఈసారి సగం ఆదాయం తగ్గింది. కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఇన్‌స్పెక్టర్ కవిత, సూపరింటెండెంట్ క్రాంతికుమార్, జూనియర్ అసిస్టెంట్లు రాజేశ్వర్‌రావు, జగదీశ్, మధు, వీరన్న, బాలకృష్ణ, పూజారులు సిద్ధబోయిన మునీందర్, కొక్కెర కృష్ణ, చందా రఘుపతి, కాక సారయ్య, కాక కిరణ్, గోవర్ధన్, సిద్ధబోయిన స్వామి, భోజరావు, దశరథం, రమేశ్ పాల్గొన్నారు.

రెడ్డి చికెన్ సెంటర్
కిషన్‌పుర, హన్మకొండ
Cell: 9989299661

NETHAJI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
(Approved by PCI, Affiliated to Kakatiya University)
Vill: Somidi, Kazipet, HANUMAKONDA Dist. Cell: 9160002002, 9849577976, 9393022099.
Website: www.nipswgl.in, Mail: director.nethaji@gmail.com
Pharm.D, B.Pharmacy & M.Pharmacy
EAMCET CODE NIPH
B-CATEGORY ADMISSION NOTIFICATION
Applications from the eligible candidate are invited for admission to Pharm.D, B.Pharmacy & M.Pharmacy course under category "B" (Management / Spot) for the academic year 2024-25 with the following details.

Name of the Course	College Code	No.of Seats Under B-Category
B.PHARMACY	NIPH	30
PHARM.D		09
M.PHARMACY	NIPH 1	
1. PHARMACEUTICS		4
2. PHARMACOLOGY		4
3. PHARMACEUTICAL ANALYSIS		4
4. REGULATORY AFFAIRS		4

Applications can be either obtained from the college on all working days between 9.30 am to 4.30 pm or download from the college website www.nipswgl.in
Admissions are made as per government rules.
Secretary & Correspondent

సాక్షి క్లాసిఫైడ్స్

SERVICES
■ వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించబడును. సిబిల్ అవసరం లేదు PMEGP UNIT WISE కూడా. దరఖాస్తు: హన్మకొండ. సెల్: 8790379618 [WA-6527]

VEHICLE FOR SALE
■ TS-25-F-8728 GUNDALA LAXMI Model-2022 Maruthi Celerio 2xiBS VI Vehicle for Sale. Indusind Bank Ltd., Cell: 9959343539, 9963009028, 8686863680. [W-1239926]

హోమ్ కేర్ సెంటర్
■ శ్రీనివాస హోమ్ కేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి / వంట పనికి వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 20K. Hyd, WGL. Ph: 8978753136. [W-1237333]

FINANCIAL SERVICES
■ బాలాజీ లోన్స్ తక్కువ వడ్డీకే చేయబడును. బిజినెస్, మార్టిగేజ్, హోమ్, టేకోవర్ లోన్స్, ప్లాట్ లోన్ ఇవ్వబడును. I.T. రిటర్న్, G.S.T, పాన్‌కార్డ్. కాకతీయ థియేటర్ దగ్గర, వరంగల్. 85228 25358. [M-1185413]

WANTED
■ 5th, 7th చదివిన స్త్రీ, పురుషులు 6 గురు కావలెను. వయస్సు: 18 to 30 లోపువారు జీతం: 10000 to 15000 సెల్: 8247423557, వరంగల్. [W-1237343]
■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను.Qul:10th- డిగ్రీ, Sal: 20K-30K మీ అడ్రస్ వాట్సాప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692. [W-1239927]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

■ మా అపార్ట్‌మెంట్స్‌లో, షాపింగ్ మాల్స్, ఆఫీస్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, వాచ్‌మెన్స్, సెక్యూరిటీ గార్డ్స్, స్లీపర్స్ అర్జెంటుగా స్త్రీ, పురుషులు కావలెను. సెల్: 9491710857, 7382106287. [W-1237342]
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ: 18K. Ph: 9640258899, 9640468899 [HA-1381]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన రూ॥ 260/- అదనపు లైను రూ॥ 60/- మాత్రమే 5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ : 9010144453
వరంగల్ : 9705748198
నర్సంపేట : 9553955722
జనగామ : 9951602871
మహబూబాబాద్ : 9010144453
పరకాల : 9010299096
భూపాలపల్లి : 9705748198

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వారా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

టీఎస్ ఐసెట్ నిధుల దుర్వినియోగం?

● రూ.99.50 లక్షలకు ప్రతిపాదనలు..
● రూ 92.76 లక్షల నిధుల కేటాయింపు
● సొంత అకౌంట్‌లోకి నగదు బదిలీపై ఆరోపణలు



కేయూ క్యాంపస్: కేయూ నిర్వహించిన టీఎస్ ఐసెట్ 2024–25లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఐసెట్ కన్వీనర్‌గా కేయూలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆచార్యులు నర్సింహాచారిని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నియమించింది. ఇందుకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి కేటాయించిన నిధులు కొంత మేరకు దుర్వినియోగమయ్యాయనే ఆరోపణలు వస్తున్నాయి. విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి.

నిర్వహణకు భారీగా నిధులు

ఐసెట్ నిర్వహణ, తదితర ఖర్చుల కోసం ఐసెట్ కన్వీనర్ రూ.99.50 లక్షలు రాష్ట్ర ఉన్నత విద్యామండలికి ప్రతిపాదించారు. రూ.92.76 లక్షలు కేటాయింపు జరిగింది. ఆనంతరం కన్వీనర్ అకౌంట్‌లోకి దశలవారీగా నిధులు విడుదల చేసినట్లు సమాచారం. ఐసెట్ నిర్వహణ, పేపర్ సెట్టింగ్, ప్రశ్నపత్రాల రూపకల్పన తదితరాల కోసం ఆయా బిల్లులను కన్వీనర్ అకౌంట్‌లోని డబ్బుల నుంచే ఆన్‌లైన్‌లో లేదా చెక్కుల రూపంలో చెల్లించాలి. కేయూలోని ఐసెట్ కార్యాలయంలో ఇద్దరు తాత్కాలిక ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరికి కూడా ప్రతినెల నిధుల నుంచే చెల్లించాల్సి ఉంటుంది.

వ్యక్తిగత ఖాతాలోకి రూ.29 లక్షలు

టీఎస్ ఐసెట్ కన్వీనర్ అకౌంట్‌లో నుంచి పలు దఫాలుగా సుమారు రూ.29.25 లక్షల వరకు తన వ్యక్తిగత ఖాతాలోకి (బ్యాంక్ అకౌంట్)కు బదిలీ చేసుకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కొంత మొత్తం సెల్ఫ్ చెక్కులతో విడుదల చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. అదేవిధంగా కన్వీనర్ అకౌంట్ నుంచి ఐసెట్ కార్యాలయంలో పని చేసే తాత్కాలిక ఉద్యోగి అకౌంట్‌లోకి పలు దఫాలుగా సుమారు రూ.11 లక్షల వరకు బదిలీ చేశారని ఆరోపణలున్నాయి. వర్సిటీలో పని చేయని ఓ మహిళ అకౌంట్‌లోకి సైతం రూ 82,600లు బదిలీ చేశారనే ఆరోపణలున్నాయి. కన్వీనర్ అకౌంట్‌లో నుంచే వ్యయాలకు వెచ్చించాల్సి ఉండగా.. వ్యక్తిగత బ్యాంకు ఖాతాలోకి బదిలీ చేయడంపై ఆంతర్యమేంటనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పర్చేజ్ కమిటీ అప్రూవల్ లేకుండానే ఐదు కంప్యూటర్లు కొన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రూ 4.37 లక్షల వరకు వ్యయం చేశారని తెలుస్తోంది. కన్వీనర్‌గా రూ.13 వేలు మాత్రమే మిగులు చూపినట్లు తెలుస్తోంది.

ఉన్నత విద్యా మండలికి ఫిర్యాదు

ఐసెట్ నిర్వహణకు కేటాయించిన నిధుల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలతో రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి ఫిర్యాదు అందినట్లు సమాచారం. ఉన్నత విద్యామండలి టీఎస్ ఐసెట్ నిర్వహణకు సంబంధించి కేటాయించిన నిధులు ఎలా వెచ్చించారనేదానిపై విచారణ జరిపే అవకాశాలున్నట్లు తెలిసింది. ఉన్నత విద్యా మండలిలో సమర్పించిన బిల్లులు ఆడిట్ రిపోర్టు కూడా పరిశీలించనున్నట్లు సమాచారం.

అవకతవకలకు పాల్పడలేదు

టీఎస్ ఐసెట్–24 నిర్వహణకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి నుంచి కేటాయించిన నిధుల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కేటాయించిన నిధుల్లో నిర్వహణ వివిధ రకాలుగా వ్యయంతో పాటు కాన్ఫిడెన్షియల్ వ్యయం తన రెమ్యూనరేషన్ రూ.లక్ష 25 వేలు, గత వీసీకి రూ. 2 లక్షలు, అప్పటి ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు రూ. 2 లక్షలు వైస్ చైర్మన్లకు ఇద్దరికి చేరో రూ. 2 లక్షల చొప్పున రెమ్యూనరేషన్ చెల్లించా. వ్యక్తిగత ఖాతాకు ఎందుకు బదిలీచేశానంటే కొన్ని రకాల ఖర్చులకు నగదు రూపంలో కూడా చెల్లించాల్సి వచ్చింది. నిధుల కేటాయింపులో చేసిన వ్యయంపై బిల్లులపై కూడా ఆడిట్ జరిగింది. అందుకు సంబంధించి బిల్లులు ఆడిట్ రిపోర్టును కూడా రాష్ట్ర ఉన్నత విద్యామండలికి ఇప్పటికే సమర్పించా.

- ఆచార్య నర్సింహాచారి, టీఎస్ఐసెట్ కన్వీనర్

చర్యలు తీసుకుంటాం

కేయూ ఐసెట్ కన్వీనర్‌కు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కేటాయించిన నిధుల వ్యయంపై ఉన్నత విద్యా మండలి బిల్లులను పరిశీలించాల్సి ఉంటుంది. ఈ వ్యవహారం నా పరిధిలో లేదు. నేను ఇటీవలే వీసీగా బాధ్యతలు స్వీకరించా. నిర్వహణ వ్యయంలో కన్వీనర్ ఏమైనా అవతవకలకు పాల్పిడినట్లు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి తేల్చితే అప్పుడు నేను సంబంధిత కన్వీనర్‌గా ఉన్న ప్రొఫెసర్‌పై చర్యలు తీసుకుంటా.

- ప్రతాప్‌రెడ్డి, వీసీ, కాకతీయ యూనివర్సిటీ

దాతలు.. దయచూపండి

చేతులెత్తి వేడుకుంటున్న కమలమ్మ
● పోలియో బారిన పడిన మనవరాలు
● కష్టమవుతున్న కుటుంబ పోషణ
● పట్టించుకోని కుమారుడు.. ఇల్లు కూడా సరిగా లేని దుస్థితి
● గుడిసెలోనే కాలం వెళ్లదీస్తున్న వృద్ధురాలు
● దయార్ధ్రహృదయులు, ప్రభుత్వం పట్టించుకోవాలని విజ్ఞప్తి



పౌర్ణమి కుటుంబం, తను ఉంటున్న గుడిసె

గోవిందరావుపేట : అసలే పేద కుటుంబం.. ఆపై ఉండడానికి కూడా ఇల్లు లేని దుస్థితి. ఉన్న అర గుంట స్థలంలో చిన్న గుడిసె. ఆ గుడిసెలోనే కాలం వెళ్లదీస్తూ 30 సంవత్సరాలు కూలి పని చేసుకుంటూ కొడుకులను పోషించుకుంది. ఇద్దరు కొడుకులకు పెళ్లిళ్లు అయ్యాయి. ఇక్కడే విధి వెంటాడడం మొదలు పెట్టింది. చిన్న కొడుకుకు సంతానం కలిగిన తర్వాత కొద్ది రోజులకే చిన్న కోడలు చనిపోయింది. అప్పటికే ఆ దంపతులకు ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్లు. ఆ కూతుళ్లలో ఒకరు పుట్టుకతోనే పోలియో బారినపడింది. కొడుకు మద్యానికి బానిసయ్యాడు.. అది సరిపోదు అన్నట్లు అతడికి మూర్ఛ రోగం.. ఆ తల్లికి కూడా వయసు మీద పడింది. దీంతో కుటుంబ పోషణ కష్టతరంగా మారి దాతలు, ప్రభుత్వ సాయం కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తోంది. ఆ వృద్ధురాలే మండలంలోని చల్వాయికి చెందిన కార్పాటి కమలమ్మ. పోలియో బారిన పడిన చిన్నారి పేరు 'పౌర్ణమి'. ఆ చిన్నారికి పేరు తెలిసి పెట్టారో, తెలియక పెట్టారో తెలియదు కానీ పేరులో ఉన్న వెలుగు జీవితంలో లేదు.. వివరాల్లోకి వెళ్తే.. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయికి చెందిన పౌర్ణమికి పుట్టినప్పుడే పోలియో వచ్చింది. కొద్ది రోజులకే తల్లి చనిపోయింది. తండ్రి తన బాధ్యత మరచి పోయాడు. దీంతో పౌర్ణమి మంచిచెడులను నానమ్మ కమలమ్మ, చెల్లి జ్యోతి చూసుకుంటోంది. అసలే వృద్ధురాలు.. ఆపై ఎలాంటి ఆసరా లేని దుస్థితి. ఫలితంగా పూట గడవడం కష్టతరంగా మారింది. అర్ధాకలితో కుటుంబం మొత్తం అలమటిస్తోంది.

వైద్య ఖర్చులకూ సరిపోని పింఛన్..

ఆ వృద్ధురాలికి వచ్చే ఆసరా పింఛన్ కుటుంబం పోషణ పక్కన పెడితే వైద్య ఖర్చులకూ సరిపోవడం లేదు. నెలనెలా పౌర్ణమి బాగోగులతోపాటు తన వైద్యానికి ఖర్చు చాలా అవుతోందని కమలమ్మ కన్నీరుమున్నీరవుతోంది. కమలమ్మ గుడిసె చు ట్టూ చెట్లు, పొలాలు ఉన్నాయి. ఈ క్ర మంలో ఓ రోజు నిద్రిస్తున్న సమయంలో కమలమ్మను పాము కాటు వేసింది. వైద్యుడి వద్దకు వెళ్దామంటే చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో నిర్లక్ష్యం చేసింది. దీంతో ఇన్‌ఫెక్షన్ అయ్యింది. చికిత్స చేయించుకుంటూ మందులు వాడుతోంది. ఫలితంగా వచ్చే పింఛన్ వైద్యానికే ఖర్చు చేస్తుడడంతో కుటుంబం గడవడం లేదు. దీనిపై దాతలు, ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయంతోపాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆ వృద్ధురాలు చేయ్యెత్తి వేడుకుంటోంది. దాతలు, ప్రభుత్వం.. 6281288143 ఈనంబర్‌ను సంప్రదించి చేయూత ఇవ్వాలని కమలమ్మ విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా, గత ప్రభుత్వంలో చల్వాయి గ్రామానికి 40 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరయ్యాయి. అయితే కమలమ్మ లాంటి పేదలకు ఇవ్వకుండా ఇప్పటికే ఇల్లు ఉన్నవారితోపాటు ప్రభుత్వ ఉద్యోగ కుటుంబాలకు డబుల్ ఇళ్లు కేటాయించారని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు.

గుండె తరుక్కుపోతోంది



కమలమ్మ కుటుంబాన్ని చూస్తే గుండె తరుక్కుపోతోంది. ఇల్లు లేదు. పౌర్ణమి పుట్టుకతోనే పోలియో బారిన పడింది. తల్లి చనిపోయింది. తండ్రికి మూర్ఛ రోగం. నానమ్మకు వయసు మీద పడింది. ఇలాంటి నిరుపేదలకు ప్రభుత్వం ఆదుకోవాలి. గత ప్రభుత్వంలో గ్రామంలో అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేశారు. ఈ ప్రభుత్వంలోనైనా ఈ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి.

-గణపాక సుధాకర్, చల్వాయి

వారసత్వ కట్టడాల పరిరక్షణకు కృషి చేయాలి



వేదకుమార్‌కు మెమొంటో అందిస్తున్న ప్రొఫెసర్ పాండురంగారావు

వెంకటాపురం(ఎం) : వారసత్వ కట్టడాల పరిరక్షణకు వలంటీర్లు కృషి చేయాలని డెక్కన్ హెరిటేజ్ అకాడమీ అండ్ ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ చైర్మన్ ఎం.వేదకుమార్ పిలుపునిచ్చారు. రామప్పలో కొనసాగుతున్న వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ల క్యాంపు బుధవారం 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వలంటీర్లనుద్దేశించి వేదకుమార్ మాట్లాడారు. పురాతన కట్టడాలు, సంస్కృతిని రక్షించుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా వేదకుమార్‌కు ప్రొఫెసర్ పాండురంగారావు మెమొంటో అందించారు. కార్యక్రమంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు శ్రీధర్‌రావు, శ్రీనివాస్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్, గైడ్‌లు గోరంటాల విజయ్‌కుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు.

బాలికలు క్రీడల్లోనూ రాణించాలి

● హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య
● ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

కమలాపూర్: బాలికలు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. కమలాపూర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎంజేపీ గురుకుల పాఠశాలల అండర్–17 బాలికల క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. స్థానిక విద్యార్థినులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించగా క్రీడాకారిణులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాలోని 18 పాఠశాలలకు చెందిన 630 మంది విద్యార్థినులు పాల్గొనడం సంతోషకరమని, అందరూ క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. బాలికలు క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం క్రీడాకారిణులతో కలిసి వాలీబాల్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. అంతకుముందు వరంగల్‌కు చెందిన విద్యార్థినులు యోగాసనాలతో ఆకట్టుకోగా, వర్ధన్నపేట, తిమ్మాపూర్, గాంధీనగర్‌కు చెందిన విద్యార్థినులు నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ డీడీ రాంరెడ్డి, తహసీల్దార్ సురేశ్, ఎంపీడీఓ గుండె బాబు, ఎంజేపీ గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ వెంకటప్రసాద్, ప్రిన్సిపాల్స్ సౌజన్య, రవీందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రైల్వే డివిజన్‌తోనే సమస్యల పరిష్కారం

● వరంగల్ ఎంపీ కావ్య, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
● నేడు రైల్వే జీఎంతో ఎంపీల సమావేశం



రైల్వే సమస్యలపై అధికారులతో మాట్లాడుతున్న ఎంపీ, ఎమ్మెల్యే

కాజీపేట రూరల్ : కాజీపేట జంక్షన్ రైల్వే డివిజన్ కేంద్రం అయితేనే.. రైల్వే సమస్యలన్నింటికీ పరిష్కారం లభిస్తుందని వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. అయోధ్యపురం వద్ద జరుగుతున్న రైల్వే వ్యాగన్ పీఓహెచ్ షెడ్‌ను బుధవారం సందర్శించి నిర్మాణ పనులను పరిశీంచారు. అనంతరం కాజీపేట జంక్షన్‌కు చేరుకుని రైల్వే సమస్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కాజీపేటలో రైల్వే ప్లాట్‌ఫామ్‌ల సంఖ్య పెంచాలని, ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలన్నారు. నష్కల్–హసన్‌పర్తి వరకు ధర్మసాగర్ బైపాస్‌లైన్ పరిశీలనలో ఉందని, రైతుల భూమిలో నుంచి రైల్వే లైన్ వెళ్తే పరిహారం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాజీపేట జంక్షన్ పరిధిలో నెలకొన్న రైల్వే సమస్యలను గురువారం సికింద్రాబాద్‌లో రైల్వే జనరల్ మేనేజర్‌తో జరిగే ఎంపీల భేటీలో ప్రస్తావించి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామన్నారు. నెల రోజుల్లో కాజీపేట ఫాతిమా బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెట్టి ఫిబ్రవరిలో ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైల్వే అధికారులు బద్దియ, రామకృష్ణ రాజు, విజయ్‌కుమార్, సజ్జన్‌లాల్, రాజేశ్, మౌనిక, కార్పొరేటర్లు జక్కుల రవీందర్‌యాదవ్, విజయశ్రీరజాలి, మాజీ కార్పొరేటర్లు అబుబక్కర్, గుంటి కుమార్, నాయకులు అజ్గర్, సిరిల్ పాల్గొన్నారు.

టెక్నాలజీ కోర్సుల్లో శిక్షణ

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలోని గిరిజన బాల, బాలికలకు వివిధ టెక్నాలజీ కోర్సులో ప్రత్యేక శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సైదామాలోత్ బుధవారం తెలిపారు. ఐటీడీఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని పదో తరగతి పాస్ అయిన గిరిజన విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లో 2024– 25 విద్యా సంవత్సరానికి గాను మ్యాన్‌ఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్, ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డీజిల్ మ్యాన్‌ఫాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిజన్ యుజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్, బేసిక్ డిజైనర్, వర్చుల్ వెరిఫైర్, అడ్వాన్స్‌డ్ సియన్‌సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్స్, తదితర కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నెల 25న జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో, 26న ములుగు జిల్లా గిరిజన భవనంలో ప్రవేశాలకు ఎంపిక ఉంటుందన్నారు. శిక్షణ తర్వాత టాటా కంపెనీలో ఉపాధి అవకాశాలు కల్పిస్తారని, ఆసక్తి గల గిరిజన బాల, బాలికలు పదో తరగతి పాస్ మెమో, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, టీసీ, ఒరిజినల్, జిరాక్స్ ప్రతులతో హాజరుకావాలన్నారు. వివరాలకు జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ప్రణాళికాబద్ధంగా బస్సులు నడపాలి

● ఆర్టీసీ కరీంనగర్ ఈడీ, కార్పొరేషన్ కార్యదర్శి పీవీ మునిశేఖర్



స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఈడీ మునిశేఖర్

హన్మకొండ: ప్రణాళికబద్ధంగా బస్సులు నడపాలని టీజీఎస్ ఆర్టీసీ కరీంనగర్ ఈడీ, కార్పొరేషన్ కార్యదర్శి పీవీ మునిశేఖర్ అధికారులకు సూచించారు. బుధవారం హనుమకొండలోని ఆర్టీసీ వరంగల్ రీజియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ జోన్ పరిధి ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్లు, డిప్యూటీ మేనేజర్ల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ జోన్ పరిధి ప్రతీ డిపో లాభాల్లో ఉండాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం..

ఆర్టీసీ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు వరంగల్ రీజియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను రీజినల్ మేనేజర్ డి.విజయభానుతో కలిసి ఈడీ ప్రారంభించారు. సాంకేతిక మార్పులకు అనుగుణంగా శిక్షణ ఇచ్చేందుకు ఈ శిక్షణ కేంద్రం దోహదపడుతుందన్నారు.

ఆర్టీసీ ఐటీఐలో అత్యుత్తమ శిక్షణ

టీజీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐటీఐలో అత్యుత్తమ శిక్షణ ఇస్తున్నట్లు ఈడీ మునిశేఖర్ అన్నారు. వరంగల్ ములుగు రోడ్డులోని ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలలో డీజిల్ మెకానిక్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు. ఆర్టీసీ ఐటీఐలో డీజిల్ మెకానిక్ చదివిన 40 మంది విద్యార్థుల్లో 10 మందికి ప్రధానమైన కంపెనీల్లో ప్లేస్‌మెంట్ లభించిందన్నారు. వరంగల్ రీజనల్ మేనేజర్ డి.విజయభాను, కరీంనగర్ ఆర్ఎం సుచరిత, ఖమ్మం ఆర్ఎం సరిరాంనాయక్, ఆదిలాబాద్ ఆర్ఎం సాల్మన్, నిజామాబాద్ ఆర్ఎం జాన్‌రెడ్డి, వరంగల్ రీజియన్ డిప్యూటీ ఆర్ఎంలు కేశారాజు భానుకిరణ్, మాధవరావు, అకౌంట్స్ మేనేజర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు వ్యాగన్‌లో పొగలు

● ఉప్పల్‌లో నిలిపి ఆర్పివేత



ఫైరింజన్‌తో పొగలు ఆర్పివేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కమలాపూర్: బొగ్గు తరలిస్తున్న గూడ్స్ రైల్లోని ఓ వ్యాగన్‌లో బుధవారం పొగలు రావడంతో రైలును హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ రైల్వేస్టేషన్‌లో నిలిపి వేసి ఫైరింజన్ సాయంతో ఆర్పివేశారు. స్థానికుల కథనం ప్రకారం.. మందమర్రి నుంచి కర్ణాటకకు గూడ్స్ రైలులో బొగ్గు తరలిస్తుండగా మార్గమధ్యన పొత్కపల్లి రైల్వేస్టేషన్ దాటగానే వ్యాగన్‌లో పొగలు రావడాన్ని డ్రైవర్, గార్డు గమనించారు. గూడ్స్ రైలు ఉప్పల్ వద్దకు రాగానే ఆ పొగలు కాస్త ఎక్కువ కావడంతో రైల్వే అధికారులకు తెలియజేసి వారి సూచనల మేరకు రైలును ఉప్పల్ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. ఫైరింజన్‌కు సమాచారం ఇవ్వడంతో హుజూరాబాద్ నుంచి అగ్నిమాపక సిబ్బంది శ్రీనివాస్, సందీప్, శివారెడ్డి, ప్రభాకర్ వచ్చి ఫైరింజన్ సాయంతో వ్యాగన్ నుంచి వస్తున్న పొగలను ఆర్పి వేశారు. గంట పాటు రైలును ఉప్పల్ స్టేషన్‌లోనే నిలిపి పొగలు రావడం లేదని నిర్ధారించుకున్న తర్వాత పంపించి వేశారు.

అనుమతి లేకుండా విక్రయిస్తున్న టపాసుల పట్టివేత



టపాసులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

మడికొండ: అనుమతి లేకుండా విక్రయిస్తున్న దీపావళి టపాసులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ కథనం ప్రకారం.. దీపావళి టపాసులు అక్రమంగా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం మడికొండకు చెందిన దొంతుల సంపత్‌కుమార్, కుమ్మరిగూడేనికి చెందిన పాడెం వినయ్‌కుమార్ షాపులపై దాడి చేశారు. ఇందులో సంపత్ కుమార్ వద్ద సుమారు రూ. 1,48, 812 విలువైన టపాసులు, వినయ్‌కుమార్ వద్ద రూ.3,31,460 విలువైన టపాసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం మడికొండ పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మడికొండ ఎస్సై రాజబాబు తెలిపారు.

క్రికెట్ విజేత హనుమకొండ..

● ముగిసిన అండర్–23 లీగ్ కమ్ నాకౌట్ పోటీలు



ట్రోఫీ అందుకున్న హనుమకొండ జట్టుతో అసోసియేషన్ బాధ్యులు

వరంగల్ స్పోర్ట్స్: వరంగల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగు రోజులు కొనసాగిన అండర్–23 ఆరు జిల్లాల స్థాయి లీగ్ కమ్ నాకౌట్ క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి. హనుమకొండ రెడ్డిపురంలోని టీవీవీ సుఖాంత్ క్రీడా మైదానంలో నిర్వహించిన పోటీల్లో హనుమకొండ, మహబూబాబాద్ జట్లు ఫైనల్‌లో తలపడ్డాయి.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న హనుమకొండ జట్టు నిర్ణీత 20 ఓవర్లకు గానూ 9వికెట్ల నష్టానికి 122 పరుగులను సాధించింది. అనంతరం బరిలోకి దిగిన మహబూబాబాద్ జట్టు 16 ఓవర్లను ఎదుర్కొని కేవలం 64 పరుగుల వద్ద అన్నీ వికెట్లు కోల్పోయి ఓటమి చవిచూసింది. ముగింపు వేడుకల్లో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చాగంటి శ్రీనివాస్.. విజేతకు ట్రోఫీని అందజేసి మాట్లాడారు. నవంబర్‌లో జరిగే అండర్–23 అంతర్ జిల్లాల స్థాయి క్రికెట్ పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు ట్రోఫీని దక్కించుకోవాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఉపేందర్, కార్యవర్గ సభ్యులు తోట రాము, మట్టెడ కుమార్, మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ అజయ్ సారథి, వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి మార్నేని ఉదయభానురావు, బండారి ప్రభాకర్, వరంగల్ రంజీ క్రీడాకారుడు తోట సుఖాంత్ తదితరులు పాల్గొన్నారు.

రామ్‌రాజ్ కాటన్ 'షోరూం' ప్రారంభం



రామ్‌రాజ్ షోరూం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, దొంతి మాధవరెడ్డి , షోరూం నిర్వాహకులు

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రామ్‌రాజ్ కాటన్ షోరూంను బుధవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో కలిసి ప్రారంభించారు. షోరూం ప్రారంభమవగానే మొదటి కస్టమర్‌గా ప్రముఖ వ్యాపారి కాసం ఓం నమఃశివాయ.. రామ్‌రాజ్ దుస్తులు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా రామ్‌రాజ్ కాటన్ షోరూం జీఎం సతీంద్రన్ నాయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే హనుమకొండ చౌరస్తా షోరూం పెద్దదని, వివాహాది శుభకార్యాలకు సంప్రదాయ వస్త్రాలకు పెట్టింది పేరుగా ఈ షోరూం నిలుస్తుందన్నారు. దక్షిణ భారతదేశంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిందన్నారు. కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు ముప్పిడి విజయ్‌కుమార్‌రెడ్డి, రాంసహాయం హరీశ్‌రెడ్డి పాల్గొన్నారు.